PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

గురువారం 14-05-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 252 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

# సజావుగా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు





**ధాన్యం వెంటనే లారీల్లో తరలించాల్సిందే**

కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు



రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా, వేగంగా పూర్తి చేయాలి.
ఎక్కడ ఆలస్యం జరిగినా బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు.
--- సీఎం రేవంత్ రెడ్డి

- ధాన్యం వెంటనే లారీల్లో తరలించాల్సిందే
- అవసరమైతే పోలీస్ సాయంతో ధాన్యం సేకరణ
- లారీలు పంపకుంటే క్రిమినల్ కేసులు
- ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దని.. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకు వెనకాడవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగొద్దని తెలిపారు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని సూచించారు. మంగళవారం.. జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని.. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు గోడౌన్స్‌కు తరలించాలని అన్నారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

2లో

# చమురు సంక్షోభం:

**భారత్‌లోనే కాదు అంతటా పొదుపు మంత్రమే!**



2లో..

ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న చమురు సంక్షోభం వేళ పౌరులకు ప్రధాని మోదీ కీలక విజ్ఞప్తి చేశారు. పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించాలని; వర్క్‌ఫ్రమ్, ఆన్‌లైన్ సమావేశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. అనవసర ప్రయాణాలను తగ్గించుకోవాలని సూచించారు. దీంతో ఒక్కసారిగా దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. మళ్లీ లాక్‌డౌన్ పరిస్థితులు రాబోతున్నాయా? అంటూ ఊహాగానాలూ మొదలయ్యాయి. వాస్తవానికి ఇప్పటికే పలు దేశాలు ఈ పొదుపు మంత్రాన్ని పాటిస్తున్నాయి. ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ ప్రకారం.. పశ్చిమాసియా ఘర్షణల తర్వాత 40 దేశాలు, యూరోపియన్ కమిషన్ ఇంధన పొదుపు చర్యలను ప్రారంభించాయి.

## 'ఏపీ, తెలంగాణ అవసరాల మేరకు కృష్ణా జలాలను వినియోగించుకోవాలి'



2లో..

## షూటింగ్ జరిగే ప్రాంతం పేరు సబ్‌టైటిల్స్‌లో వేయాలి:

**కందుల దుర్గేష్**



2లో..

హైదరాబాద్, తెలంగాణ
30 మే 2024, గురువారం

రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కీలక సమావేశం

# బీఆర్ఎస్ ముఖ్యనేతలతో కేసీఆర్ భేటీ

**పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రధానంగా దృష్టి**



రాబోయే ఎన్నికలకు సిద్ధతపై సమీక్ష
నియోజకవర్గాల వారీగా బలోపేతానికి దిశానిర్దేశం
కొత్త నాయకత్వానికి అవకాశాల కల్పన
కార్యకర్తల్లో జోష్ నింపాలని కేసీఆర్ పిలుపు



ఎర్రవల్లి రైతు కుటుంబ నివాసంలో సమావేశమైన బీఆర్ఎస్ ముఖ్యనేతలు

"పార్టీ బలోపేతమే మన లక్ష్యం.
ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేసి భవిష్యత్తు రాజకీయాలకు ముందుకు సాగాలి."
--- కేసీఆర్

**సంస్థాగత నిర్మాణంపై ప్రాధాన్యం**

పార్టీ నియోజకవర్గ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలని కేసీఆర్ సూచించారు. పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపాలని, ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు.

**సమావేశంలో పాల్గొన్న ముఖ్యులు**

హరీష్ రావు, కేటీఆర్, జగదీష్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి, బాల్క సుమన్, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితర ముఖ్య నేతలు సమావేశంలో పాల్గొన్నారు.

2లో

# జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుత పంపిణీ

- రెండోవిడతపై 21న కేబినేట్‌లో ఖరారు చేస్తాం
- స్పెషల్ డ్రైవ్ ద్వారా డబుల్ ఇళ్లు పంపిణీ
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



2లో..

## ప్రతి నియోజకవర్గంలో 25కిపైగా ఆలయాల నిర్మాణం:



2లో..

కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) కింద రాష్ట్రంలో 706 ఆలయాలు మంజూరైనట్లు ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.

# కొత్తగా 5 ఫైర్ స్టేషన్ల ఏర్పాటు

- దశలవారిగా 1275 ఖాళీల భర్తీ
- పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రీల భాగస్వామ్యం
- అధికారులతో సమీక్షలో హోంమంత్రి అనిత

రాష్ట్రంలో అగ్నిమాపక సేవల సామర్థ్యాన్ని మరింత మెరుగుపర్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా కొత్తగా 5 ఫైర్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని, దశలవారిగా 1275 ఖాళీలను భర్తీ చేయాలని హోంమంత్రి అనిత అధికారులను ఆదేశించారు.



అధికారులతో మాట్లాడుతున్న హోంమంత్రి అనిత

**హోంమంత్రి కీలక వ్యాఖ్యలు**

రాష్ట్రంలో కీలక ప్రాంతాల్లో 5 కొత్త ఫైర్ స్టేషన్ల ఏర్పాటు
ఖాళీగా ఉన్న 1275 పోస్టులను దశలవారిగా భర్తీ
పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రీల భాగస్వామ్యంతో సహకారం



అగ్నిమాపక సేవల బలోపేతానికి కీలక నిర్ణయాలు:

2లో..

# రైతులు పీఆర్ 126, 1010 రకాలు సాగు చేయొద్దు: మంత్రి నాదెండ్ల

విజయవాడ: రైతులు వచ్చే సీజన్‌లో వరిలో పీఆర్ 126, 1010 రకాలను సాగు చేయొద్దని రైతులకు ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. సాధారణంగా నూకల శాతం 25 శాతం లోపు ఉండాలని.. ఈ 2 రకాల్లో 56 శాతానికి మించి వస్తున్నట్లు తేలిందన్నారు. దీంతో కొనుగోలులో రైతులు, మిల్లర్లకు ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు.



2లో..

# నీట్ రద్దు..

**విద్యార్థులకు శాపంగా ఎన్టీఏ వైఫల్యం: కేటీఆర్**



హైదరాబాద్: ప్రశ్నాపత్రం లీక్‌తో నీట్ పరీక్ష రద్దు కావడం కేంద్రానికి సిగ్గుచేటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (ఖు=) విమర్శించారు. ఏన్టీఏ వైఫల్యం విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. ఏకంగా వందకు పైగా ప్రశ్నలు పరీక్షకు ముందురోజే లీక్ అయ్యాయని.. కష్టపడి చదివిన విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడిందని ఆక్షేపించారు. 2024లోనూ ప్రశ్నాపత్రం లీకైందన్నారు. ఎన్డీయే ప్రభుత్వ వైఫల్యం వల్లే మరోసారి అలాంటి పరిస్థితి వచ్చిందన్నారు.

# పోక్సో కేసులో కుల ప్రసక్తి ఉండదు

**చట్టం అందరికీ ఒకేలా ఉంటుంది**

**పొన్న వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమన్న పిసిసి చీఫ్**

తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసు వ్యవహారంలో మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి లేదా ప్రభుత్వానికి పొన్నం వ్యాఖ్యలతో ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు.



మంగళవారం గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. కులసంఘం మధ్యవర్తిత్వం, వివాహం ద్వారా ఇలాంటి తీవ్రమైన కేసులను పరిష్కరించుకోవాలని పొన్నం అన్నారని తెలిపారు. పొన్నం సూచనలను కాంగ్రెస్ ఖండిస్తోందని మహేశ్ గౌడ్ వ్యాఖ్యానించారు. మైనర్ల విషయంలో చట్టపరంగా ఇబ్బందులు తప్పవని చెప్పుకొచ్చారు. పోక్సో చట్టప్రకారం నిందితులకు కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. నేర పరిశోధనలో నిందితుడి కులం లేదా సామాజిక హోదాతో సంబంధం లేదని తెలిపారు. బండి సంజయ్ ఈ కేసులో కుల రాజకీయాలను తీసుకురావడం దురదృష్టకరమని అన్నారు. ఈ కేసులో ఎవరినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయాల్సిన అవసరం కాంగ్రెస్‌కి ఏమాత్రం లేదని స్పష్టం చేశారు.

2లో..

# సంపాదకీయం

## దక్షిణాపథంలో బీజేపీ జైత్రయాత్ర ఎప్పుడు?

కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో కొన్ని దశాబ్దాల పాటు ఎర్ర కెరటాలు ప్రతి ఏటా ఉప్పొంగేవి. కానీ ఈ మే 9న కాషాయ అలలు పరవళ్లు తొక్కాయి. ప్రధానమంత్రి మోదీ, వేలాది ప్రజల సమక్షంలో సువేందు అధికారి బీజేపీ తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సరిగ్గా ఒక రోజు తర్వాత ఆదివారంనాడు దక్షిణాదిన చెన్నైలో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో సినీనటుడు చంద్రశేఖరన్ జోసెఫ్ విజయ్ జాతీయ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సమక్షంలో తమిళనాడు 9వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. విజయ్ పట్టాభిషేకానికీ అంతే భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో బలంగా వేళ్లూనుకుని, పశ్చిమాన గుజరాత్, మహారాష్ట్రల్లో, ఈశాన్య రాష్ట్రాలైన అసోం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, త్రిపురలో, తూర్పు, కోస్తా ప్రాంతంలో తొలుత ఒడిషా, ఇప్పుడు బెంగాల్‌లో విస్తరించిన భారతీయ జనతా పార్టీ దక్షిణాదిలో అడుగుపెట్టడం అంత సులభం కాదని ఈ పరిణామం స్పష్టం చేస్తోంది. అటు సువేందు అధికారి, ఇటు జోసెఫ్ విజయ్ ఈ పరిణామాలకు ప్రతిఫలనాల్లా కనిపిస్తున్నారు. ఈ రెండు ఘట్టాలు భారత దేశ ప్రజల ఆలోచనా దృక్పథంలో రెండు భిన్న కోణాలను ప్రతిబింబిస్తున్నాయా?

బెంగాల్‌లో సువేందు అధికారి పక్కన నిలబడిన నరేంద్రమోదీ ఇప్పుడు దక్షిణాదిలో విస్తరించేందుకు ఉవ్విళ్లూరుతుంటే, కేరళలో విజయం సాధించి, జోసెఫ్ విజయ్ పక్కన నిలబడ్డ రాహుల్‌గాంధీ ఉత్తరాదిలో పూర్వవైభవాన్ని సంతరించుకునేందుకు ఎన్ని యత్నాలు చేసినా ఫలితాలు సాధించలేకపోతున్నారు. ఒకప్పుడు కాంగ్రెస్‌ను ప్రతిఘటించిన దక్షిణాది రాష్ట్రాలు బీజేపీని ఏమంత ఆహ్వానించలేదు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో బీజేపీ ప్రవేశించేందుకు చేయని ప్రయత్నం లేదు. అమలు చేయని ప్రయోగం అంటూ లేదు.ఏపీలో తెలుగుదేశం ఆధిపత్యాన్ని అంగీకరించిన బీజేపీ కర్ణాటకలో ఉన్న అధికారాన్ని కోల్పోయి, మళ్లీ పట్టుకోసం నానా యత్నాలు చేస్తోంది. తమిళనాడులో స్వంతంగా బలపడడం కష్టమని గ్రహించిన తర్వాత మళ్లీ అన్నాడీఎంకేతో చేతులు కలపక తప్పలేదు. కేరళలో ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిసారి 3 సీట్లు సాధించిన బీజేపీ ఓట్ల శాతం మాత్రం గతంతో పోలిస్తే ఏమంత పెరగలేదు. కేరళ, తమిళనాడులో బీజేపీ ప్రవేశించడం సుదూర స్వప్నమైతే అవకాశం ఉన్న రాష్ట్రాలు కర్ణాటక, తెలంగాణ మాత్రమే. అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ఈ రెండు రాష్ట్రాల్లో పర్యటించారు. అయితే కర్ణాటక, తెలంగాణల్లో మోదీ పర్యటన భిన్న రీతుల్లో సాగింది. కర్ణాటకలో జాతీయవాద రాజకీయాలవైపు ప్రజలు మొగ్గుచూపుతున్నారని, త్వరలో కాషాయ ప్రభంజనం ఆ రాష్ట్రంలో వీస్తుందని చెప్పిన మోదీ తెలంగాణలో మాత్రం ఆ విశ్వాసాన్ని ప్రకటించలేదు. 1984లో దేశ వ్యాప్తంగా కేవలం బీజేపీ గెలుచుకున్న రెండు స్థానాల్లో ఒకటి గుజరాత్‌లోని మెహసానా కాగా, రెండవది తెలంగాణలో హన్మకొండ. ఇప్పుడు గుజరాత్‌తో పాటు దేశంలోని అనేక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి రాగా, తెలంగాణలో మాత్రం అనుకున్నంతమేరకు విస్తరించలేకపోతోంది. ఈ విషయాన్ని స్వయంగా మోదీయే రాష్ట్ర నేతల దగ్గర ప్రస్తావించి వారిని విమర్శించారు. బండి సంజయ్ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు బీజేపీ కేడర్‌లో కొంత ఊపు వచ్చింది కాని ఆ తర్వాత ఆ ఉత్సాహం క్రమంగా నీరుకారిపోయింది. సంఘ్ పరివార్ సంస్థలైతే హిందుత్వ దిశగా ప్రజల్ని మళ్లించగలవు కాని రాజకీయంగా ప్రజల్లో కదలిక తేవాల్సింది బీజేపీ నేతలే.

## బిఆర్ఎస్ ముఖ్యనేతలతో కెసిఆర్ భేటీ

### పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రధానంగా దృష్టి

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ ముఖ్య నేతలతో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భేటీ దాదాపు ఆరు గంటలుగా కొనసాగింది. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్ వివిధ అంశాలపై పార్టీ నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు పక్రియ, పార్టీ ఇన్‌ఛార్జ్‌ల నియామకం సహా పార్టీ బలోపేతం వంటి ముఖ్యమైన విషయాలపై కేసీఆర్ అధ్యక్షతన చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పార్టీ ప్రధాన కార్యదర్శులు, మండలి, శాసనసభా పక్షాల ఉపనాయకులు పాల్గొన్నారు. అలాగే అసెంబ్లీ డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్లు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసన మండలి ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసూదనాచారి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు ఎల్.రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఉన్న గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీల రద్దుపైనా సుదీర్ఘ చర్చ కొనసాగినట్లు తెలుస్తోంది. ఈ కమిటీల స్థానంలో కొత్త కమిటీలను ఎన్నుకోవాలని కేసీఆర్ ఆదేశించినట్లు సమాచారం. కమిటీల్లో పార్టీ కోసం కష్టపడి పని చేసే యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా నేతలతో కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల తెలంగాణ పర్యటనపైనా కేసీఆర్ ఆరా తీస్తున్నట్లు సమాచారం. బండి సంజయ్ కుమారుడి కేసు వ్యవహారం కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశం గురించి కేసీఆర్‌కు బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ వివరించినట్లు సమాచారం. కొత్తగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపైనా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించారు. అలాగే ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై బలంగా పోరాటాలు చేయాలని నేతలను కేసీఆర్ ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా పార్టీ బలోపేతం, కొత్త కమిటీల నియామకంపై దృష్టి సారించారు.

## ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

మొదటిపేజీ తరువాయి

సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాల్సిందే అని.. ప్రతి అధికారి జవాబుదారీ తనంతో వ్యవహరించాల్సిందే అని తేల్చిచెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలకు ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. గోడౌన్స్ సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలుండాలని తెలిపారు. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్‌కు పోర్ట్ పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ధాన్యం లోడింగ్‌లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమామీలను గుర్తించి వారితో పని చేయించుకోవాలని రేవంత్ తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో లారీల కొరత ఉంటే ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించాలని సూచించారు. అకాల వర్షాల సమయంలో ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. అకాల వర్షాల సమయంలో నష్టం జరగకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం ఆదేశించారు. వాతావరణ సూచనలను రైతులకు చేరవేసేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి ఐకేపీ సెంటర్‌కు ఒక అధికారిని నియమించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రైస్ మిల్లు దగ్గర ఒక బాధ్యతాయుతమైన అధికారిని నియమించి పర్యవేక్షించాలన్నారు. మిషన్ మోడ్‌లో పనిచేస్తేనే సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయని తెలిపారు. కలెక్టర్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తేనే సమస్యలు తలెత్తవని.. ఏ సమస్య వచ్చినా కలెక్టర్లదే బాధ్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నియోజకవర్గంలో 25కిపైగా ఆలయాల నిర్మాణం:

మొదటిపేజీ తరువాయి

అమరావతి: కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) కింద రాష్ట్రంలో 706 ఆలయాలు మంజూరైనట్లు ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. తితిదే (ఋణ) సహకారంతో ప్రతి నియోజకవర్గంలో 25 - 35 ఆలయాలు నిర్మించనున్నట్లు తెలిపారు. రూ.832 కోట్లతో ఆలయాల అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు. నివేదికలు అందిన వెంటనే జిల్లాల్లోని మరిన్ని ఆలయాలకు నిధులు కేటాయిస్తామని చెప్పారు.ధూపదీప నైవేద్య పథకం కింద 6,170 ఆలయాలకి నెలకు రూ.10 వేల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నామని వివరించారు. అర్చకుల బ్యాంకు ఖాతాల్లోకే నేరుగా రూ.74.04 కోట్ల నిధులు జమ చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 679 భజన మందిరాల నిర్మాణానికి రూ.113.25 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. కొత్తగా 5వేల భజన మందిరాల కోసం ప్రభుత్వం రూ.750 కోట్లు మంజూరు చేసిందన్నారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా 956 ఆలయాలకు ధర్మకర్తల మండళ్లను నియమించినట్లు మంత్రి ఆనం వెల్లడించారు.

## 'ఏపీ, తెలంగాణ అవసరాల మేరకు కృష్ణా జలాలను వినియోగించుకోవాలి'

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఏపీ, తెలంగాణ తాగునీటి అవసరాల మేరకు కృష్ణా జలాలను వినియోగించుకోవాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశంలో నిర్ణయించారు. హైదరాబాద్‌లో జరిగిన కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశంలో ఇరు రాష్ట్రాల ఈఎన్‌సీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సాగర్‌లో ఆగస్టు 15 వరకు ఏపీకి 10 టీఎంసీల వినియోగానికి కేఆర్ఎంబీ అనుమతించింది. తెలంగాణకు సాగర్ నుంచి 16, శ్రీశైలం నుంచి 6 టీఎంసీల వినియోగానికి అంగీకారం తెలిపింది. ఏపీ ఇప్పటికే ఎక్కువ నీరు వాడుకుందని సమావేశంలో తెలంగాణ అధికారులు కేఆర్ఎంబీ దృష్టికి తీసుకెళ్లారు.

## షూటింగ్ జరిగే ప్రాంతం పేరు సబ్‌టైటిల్స్‌లో వేయాలి:

మొదటిపేజీ తరువాయి

సూర్యలంక: బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.98 కోట్లు విడుదల చేసిందని ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. పర్యాటకులు ఎక్కువ సమయం గడిపేలా ఏర్పాట్లు చేస్తున్నామని.. దీనికోసం ప్రైవేట్ భాగస్వామ్యంతో హోటళ్లు, రిసార్టులు నిర్మిస్తున్నామని చెప్పారు. పర్యాటకం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. సూర్యలంక బీచ్‌లో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి 'స్వదేశీ దర్శన్' పనులను కందుల దుర్గేష్ పరిశీలించారు. అనంతరం సూర్యలంక బీచ్‌కు 'బే ఆఫ్ బాపట్ల' పేరుతో బ్రాండింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పర్యాటక రంగానికి ప్రత్యేక పాలసీ తీసుకొచ్చామని.. పారిశ్రామిక హోదా కల్పించామని మంత్రి దుర్గేష్ అన్నారు. ప్రభుత్వ భూములను సద్వినియోగం చేసుకుని పర్యాటక అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మంచి ప్రతిపాదనలతో వచ్చిన వారికి రాయితీలు, ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. కేవలం 18 నెలల కాలంలో రూ.20 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చామని వివరించారు. ఏపీలో సినిమాల చిత్రీకరణ పెంచేలా చర్యలు చేపట్టామన్నారు. సూర్యలంక వంటి ప్రాంతాల్లో షూటింగ్ జరిగితే ప్రచారం లభిస్తుందన్నారు. చిత్రీకరణ జరిగిన ప్రాంతం పేరును సబ్‌టైటిల్స్‌లో వేయాలని సూచించారు. 'పుష్ప' సినిమా షూటింగ్ జరిగిన మారేడుమిల్లి ఇప్పుడు పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పారు. అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ హ్యాపీ, హెల్దీ ఆంధ్రప్రదేశ్ నినాదంతో టూరిజాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. వైకాపా హయాంలో పర్యాటక రంగం పడకేసిందని విమర్శించారు. పర్యాటక అభివృద్ధి కోసం ప్రత్యేకంగా వేడుకలు, కార్నివాల్స్ నిర్వహిస్తున్నామన్నారు.

## జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుత పంపిణీ

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ ప్రారంభించనున్నట్లు తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ఆదిలాబాద్‌లో ప్రారంభిస్తామని చెప్పారు. మంగళవారం గృహనిర్మాణశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల విధివిధానాలను ఈనెల 21న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఖరారు చేస్తామని పొంగులేటి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం స్థలాలు గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. హైదరాబాద్‌లో స్థలాలు ఉన్నవారికి ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కలను సాకారం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొలిక్కి వచ్చిన నేపథ్యంలో సీఎం రేవంత్ సూచన మేరకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2 వ తేదీన ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడతను లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలపై ఈ నెల 21 వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు అధికారులతో మంత్రి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్ ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి మహ్మద్ అజారుద్దీన్, శాసన మండలిలో చీఫ్ విప్ మహేందర్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం దూరదృష్టి లేకుండా హైదరాబాద్ నగరానికి దూరంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించడం వల్ల జరిగిన నష్టం కళ్లముందే కనిపిస్తున్నదన్నారు. అటువంటి తప్పు పునరావృత్తం కాకుండా పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు 5 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించే విధంగా నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకుని స్థలాలను గుర్తించి తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆనాటి ప్రభుత్వం నగరానికి 20 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో 2 బిహెచ్ కె ఇండ్లను నిర్మించి హైదరాబాద్ నగరంలో నివసిస్తున్న వారికి కేటాయించడం వల్ల తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశ్యంతో ఇండ్లు తీసుకున్న లబ్ధిదారులు అక్కడ నివసించడానికి సంసిద్ధతం వ్యక్తం చేయడం లేదని క్షేత్ర స్థాయి పరిశీలనల్లో స్పష్టమైందన్నారు. ఈ అంశాన్ని ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని ఏ నియోజకవర్గానికి సంబంధించి ఆ నియోజకవర్గంలోనే ప్రభుత్వ స్థలాలు, మురికివాడలు, భూదాన్, గతంలో వివిధ పథకాల కింద నిర్మించిన ఇళ్లు శిధిలావస్థలో ఉన్న ప్రాంతాలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన

ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈ విషయంలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యులను చేయాలని అధికారులను ఆదేశించారు. 2 బిహెచ్ కె ఇండ్లకు లబ్ధిదారులను కేటాయించడానికి యుద్ధప్రాతిపదికన స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పూర్తి అయిన వాటికి, వివిధ నిర్మాణ దశల్లో ఉన్న వాటికి ఈ నెలాఖరు కల్లా లబ్ధిదారులను గుర్తించాలని, అది కూడా ఆ కాలనీలకు అయిదు నుంచి ఎనిమిది కిలోమీటర్ల లోపు ఉన్న వారినే ఎంపిక చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే నిర్మాణాలన్నీ

## చమురు సంక్షోభం:

మొదటిపేజీ తరువాయి

హర్మూజ్ మూసివేత వల్ల ఏర్పడిన ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు పలు చర్యలు చేపట్టాయి. వర్క్‌ఫ్రమ్ హోమ్/ఫ్లెక్సిబుల్ వర్క్ ఫ్రమ్ హోమ్, ఏసీ టెంపరేచర్ విషయంలో పరిమితులు, ప్రయాణాలపై ఆంక్షలు, ఫ్యూయల్ రేషనింగ్ విధానాలను ఆయా దేశాలు అమలు చేస్తున్నాయి. కొన్ని దేశాలు పొదుపు పాటించాలని సూచిస్తుండగా.. మరికొన్ని దేశాలు మాత్రం కఠినంగా అమలు చేస్తున్నాయి. 13 దేశాల్లో వర్క్‌ఫ్రమ్ హోమ్ అమలవుతుండగా.. 18 దేశాలు వివిధ రూపాల్లో వాహన వినియోగంపై ఆంక్షలు చేపడుతుండడం గమనార్హం.

వర్క్‌ఫ్రమ్ హోమ్: పాకిస్థాన్‌లో 4 రోజుల పని 50 శాతం రిమోట్ వర్క్ విధానం అమల్లో ఉంది. ఇండోనేసియాలో శుక్రవారాల్లో వర్క్‌ఫ్రమ్ హోమ్ ఇస్తుండగా.. శ్రీలంకలో బుధవారాలు కార్యాలయాలకు సెలవు ప్రకటించారు.

ఏసీ కూలింగ్‌పై పరిమితులు: విద్యుత్‌ను ఆదా చేసేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, భవనాల్లో ఏసీ కూలింగ్‌పై పరిమితులు విధించారు. బంగ్లాదేశ్, సింగపూర్‌లో 25ళీ డిగ్రీల కనీస ఉష్ణోగ్రతను పాటించాలని అక్కడి ప్రభుత్వాలు కోరుతున్నాయి. మలేసియా (24 డిగ్రీలు), శ్రీలంక (26 డిగ్రీలు), థాయ్‌లాండ్ (26డిగ్రీలు) వంటి దేశాల్లోనూ ఇదే పరిస్థితి. జోర్డాన్‌లో ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీ వినియోగంపై నిషేధం ఉంది.

ప్రయాణ ఆంక్షలు: అనేక దేశాలు ప్రభుత్వ అధికారుల విదేశీ ప్రయాణాలపై తాత్కాలిక నిషేధం విధించాయి. జోర్డాన్, పాకిస్థాన్‌లో విదేశీ ప్రయాణాలపై నిషేధం అమల్లో ఉంది. కొరియాలో ప్రభుత్వ వాహనాలకు సరి-బేసి విధానం అమలవుతోంది.

విద్యాసంస్థలు: శ్రీలంకలో బుధవారాలు సెలవు ప్రకటించగా.. పాకిస్థాన్‌లో పూర్తిగా ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో యూనివర్సిటీలు మూసివేశారు. మరికొన్ని దేశాలు వారానికి కొన్ని రోజులు మాత్రమే ప్రత్యక్ష తరగతులు నిర్వహిస్తూ, మిగిలిన రోజుల్లో ఆన్‌లైన్ తరగతులకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

రవాణా, ఇంధన పొదుపు: శ్రీలంక వంటి దేశాల్లో ఞ= కోడ్ ఆధారిత రేషనింగ్ అమల్లో ఉంది. బంగ్లాదేశ్‌లో చమురుపై పరిమితులు ఉన్నాయి. కొరియా, మయన్మార్ వంటి దేశాల్లో వాహనాల వినియోగాన్ని తగ్గించడానికి సరి-బేసి విధానాన్ని అమలు చేస్తున్నారు. పాకిస్థాన్‌లో ఉచిత ప్రజారవాణా అమలు చేస్తున్నారు. వాహన వేగంపైనా ఆంక్షలు పెట్టారు. వాణిజ్య కేంద్రాలను సాయంత్రం 8 గంటలకు మూసివేయాలని పాక్ ప్రభుత్వం ఆదేశించింది. దీంతోపాటు పలు దేశాలు విద్యుత్ వాడకం తగ్గించాలని పౌరులకు విజ్ఞప్తి చేశాయి.

## రైతులు పీఆర్ 126, 1010

### రకాలు సాగు చేయొద్దు: మంత్రి నాదెండ్ల

మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో రైతులకు అన్ని విధాలుగా మేలు జరుగుతోందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. వైకాపా హయాంలో వ్యవస్థల నిర్వీర్యంతో సాగుదారులు పడిన కష్టాలను గుర్తించి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ప్రస్తుత రబీ సీజన్‌లో ధాన్యం సేకరణ ప్రక్రియ వేగంగా సాగుతోందని గణాంకాలతో సహా వివరించారు. వైకాపా ప్రభుత్వంతో పోలిస్తే ఈసారి 57 శాతం అదనంగా, గత ఏడాదితో పోలిస్తే 18 శాతం అదనంగా ధాన్యం సేకరించామన్నారు. ఇప్పటివరకు 19.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మంత్రి తెలిపారు. ఖరీఫ్‌లో 48,700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.11,550 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని మంత్రి వివరించారు.

పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చూస్తున్నాం

రాష్ట్రంలో ఇంధన సరఫరాపై ప్రభుత్వం నిరంతరం సమీక్ష నిర్వహిస్తోందని మంత్రి తెలిపారు. ఎల్పీజీ గ్యాస్ డెలివరీ సమయాన్ని వారానికి కాకుండా నాలుగు రోజులకు తగ్గించాలని చమురు కంపెనీలను ఆదేశించామన్నారు. రోజుకు 1.83 లక్షల డెలివరీలు జరుగుతున్నాయన్నారు. వాణిజ్య సిలిండర్ల ధర పెరిగినందున వీటిని మళ్లించేందుకు ప్రయత్నించిన ఏడు ఏజెన్సీలపై చర్యలు తీసుకున్నామని.. నిఘాను కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా పెట్రోల్, డీజిల్ కొరత ఉండకుండా చూస్తున్నామన్నారు.

## కొత్తగా 5 ఫైర్ స్టేషన్ల ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి

కొత్తగా ప్రతిపాదించిన 5 ఫైర్‌స్టేషన్ల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత సూచించారు. విశాఖపట్నం పశ్చిమ పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రీల భాగస్వామ్యంతో ఫైర్‌స్టేషన్లను ప్రతిపాదించినట్లు తెలిపారు. అగ్నిమాపక శాఖలో 1,275 ఖాళీలను దశల వారీగా భర్తీ చేయాలని ఆదేశించారు. అగ్నిమాపక శాఖ పనితీరుపై అనిత సచివాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫైర్‌స్టేషన్లు లేని 22 నియోజకవర్గాల పరిస్థితిపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడారు. జాబ్ క్యాలెండర్‌లో ఉన్న 305 పోస్టుల నియామక పక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఫైర్ సిబ్బంది స్పందన సమయాన్ని 30 నిమిషాల నుంచి 15 నిమిషాలకు తగ్గించాలని మార్గనిర్దేశం చేశారు. పరిశ్రమల సహకారంతో ఫైర్ అవుట్‌పోస్టుల ఏర్పాటును పరిశీలించాలని హోంమంత్రి అనిత సూచించారు. ఫైర్ టెండర్ల వినియోగంపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. సెజ్ ప్రాంతాల్లో సమష్టి స్టేషన్ల ఏర్పాటుపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. పరిశ్రమల్లో ఫైర్‌సేఫ్టీ అధికారుల నియామకం తప్పనిసరిగా చేయాలని స్పష్టం చేశారు. లైసెన్స్ పొడిగింపులకు ÷ర్‌సేఫ్టీ సర్టిఫికెట్లు తప్పనిసరి చేయాలని సూచించారు. అడవిలో అగ్నిప్రమాదాల నియంత్రణలో డ్రోన్ల వినియోగంపై దృష్టిసారించాలని ఆదేశించారు. వ్యర్థాలపై సరైన వర్గీకరణ లేకపోవడంతో అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు, ఆస్పత్రులు, అపార్ట్‌మెంట్లల్లో ÷ర్‌సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని దిశానిర్దేశర చేశారు. 'ఆపద మిత్ర' తరహాలో యువతకు స్వచ్ఛంద సేవా శిక్షణను విస్తరించాలని సూచించారు. సింగపూర్, స్విట్జర్లాండ్ విపత్తు నిర్వహణ విధానాలపై అధ్యయనం చేయాలని మార్గనిర్దేశర చేశారు. ఛత్తీస్‌గఢ్, చండీగఢ్ నమూనాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. అగ్నిమాపక అత్యవసర సేవలను 112 సేవలతో సమన్వయం చేయాలని హోంమంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు.

## పోక్సో కేసులో కుల ప్రసక్తి ఉండదు

మొదటిపేజీ తరువాయి



చట్టం తన పని తాను చేసుకుపోతుందని తేల్చిచెప్పారు. 'నారీ శక్తి' అని నినాదాలు చేసే బీజేపీ, ఇప్పుడు బాలికపై జరిగిన దాడి విషయంలో మౌనంగా ఉండటం దేనికి సంకేతం..? అని మహేశ్ గౌడ్ ప్రశ్నించారు. బాలిక కుటుంబ సభ్యులను భగీరథ్ బెదిరిస్తున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. నిజమని తేలితే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కేసు విషయంలో ఎలాంటి రాజకీయ జోక్యం, కుల మతాల ప్రభావం లేకుండా పారదర్శకంగా విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. నిందితుడు ఎంతటి శక్తివంతుడైనా సరే, బాధితురాలికి తాము అండగా నిలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# బక్రీద్ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పటిష్ట భద్రతా చర్యలు: డీజీపీ శ్రీ సి.వి ఆనంద్ ఐపీఎస్

**– గోవుల అక్రమ రవాణా, గోవధ నివారణపై ప్రత్యేక దృష్టి**




మేకార్తి దినపత్రిక మే 13 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని రాష్ట్ర డీజీపీ సి.వి ఆనంద్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, కమిషనరేట్ల పోలీసు అధికారులు,సంబంధిత శాఖల అధికారులతో రాష్ట్ర డీజీపీ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో, పరస్పర సామరస్యంతో జరుపుకునేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని డీజీపీ గారు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా చట్టవిరుద్ధ కార్యకలాపాలు, అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా గోవుల అక్రమ రవాణా, గోవధ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన నిఘా ఉంచాలని పేర్కొన్నారు. సంతల్లో కొనుగోలు చేసిన పశువులకు సంబంధిత పశు వైద్యాధికారులచే జారీ చేసిన ఆరోగ్య ధృవీకరణ పత్రాలు, రవాణా అనుమతి పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని స్పష్టం చేశారు. పత్రాలు లేకుండా పశువులను రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు,చెక్‌పోస్టులు,ప్రధాన రహదారులు,పశువుల రవాణా ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి 24 గంటల నిఘా కొనసాగించాలని ఆదేశించారు. అలాగే అక్రమంగా గోవులను రవాణా చేస్తున్నారనే పేరుతో కొందరు వ్యక్తులు లేదా సంఘాలు బృందాలుగా ఏర్పడి చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం, అల్లర్లు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. చట్టాన్ని అమలు చేసే బాధ్యత పూర్తిగా పోలీసు శాఖదేనని, ఎవరూ స్వచ్ఛందంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని అన్నారు. ప్రతి జిల్లాలో శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించి మత పెద్దలు, స్థానిక నాయకులతో సమన్వయం పెంచాలని పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం, మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు, వదంతులు వ్యాప్తి చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అలాంటి పోస్టులను వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా మసీదులు, ప్రార్థనా స్థలాలు, రద్దీ ప్రాంతాలు, మార్కెట్లు మరియు ముఖ్య కూడళ్ల వద్ద అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను డీజీపీ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ,డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సి.ఐ రవి, డిటిఓ లక్ష్మణ్ , రెవెన్యూ, వెటర్నరీ శాక అధికారులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలలో మూడవరోజు సమావేశ కార్యక్రమం

**– ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యక్షతన**

మేకార్తిదినపత్రిక మే 13 గంభీరావుపేట మండల్ రిపోర్టర్

గంభీరావుపేట మండల కేంద్రంలోని డిగ్రీ మరియు పీజీ ప్రభుత్వ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కమిషనరేట్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారు సూచించిన విధంగా విద్యా వారోత్సవాలు మూడవరోజు న కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి వి.విజయలక్ష్మి అధ్యక్షతన ( సిపిడిసి కాలేజ్ ప్లానింగ్ డెవలప్మెంట్ కమిటీ , పూర్వ విద్యార్థుల సమ్మేళన కమిటీ ( అలుమిని ) సమావేశం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొండూరి రవీందర్ రావు గారు నూతన కళాశాల స్థాపించినప్పటి నుంచి నేటి వరకు కాలేజీ అభివృద్ధి కోసం ఎన్నో నిధులను కేటాయించి అభివృద్ధి పరచడంలో సహాయ సహకారాలు అందించామని కేజీ పీజీ కళాశాలకు హాస్టల్ వసతి లేనందున విద్యార్థుల సంఖ్య పెరగడానికి ఇదొక అడ్డంకిగా మారిందని ప్రిన్సిపాల్ గారు గుర్తు చేయగా హాస్టల్ వసతి ( మెన్స్ )కళాశాలప్రాంగణంలోనే కల్పించడానికి కృషి చేస్తానని తెలియజేశారు. అదేవిధంగా పూర్వవిద్యార్థులుమాట్లాడుతూ, కాలేజీ ప్రారంభంలో ఎటువంటి వసతులు లేక అసౌకర్యమైన పరిస్థితిని ఎదుర్కొన్నాము కానీ ఇప్పుడు అన్ని సకల సౌకర్యాలలైన ల్యాబ్స్,టాస్క్, ఎన్ఎస్ఎస్, జాబు మేళాలు నిర్వహించి,ఉద్యోగాల కల్పనలో ఈ కళాశాల ఎంతగానో ఉపయోగపడిందని,తదితర అంశాలతో అభివృద్ధి చెంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటలో ముందంజలో ఉందని తెలిపారు. సైకాలజిస్ట్ డాక్టర్ కె ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మానసిక శారీరకంగా, మానసికంగా బలంగా ఉండడానికి తగిన విశ్రాంతి, సమతుల్య ఆహారము యోగా ఆసనాలు, నడక వంటి కార్యక్రమాలు చేపట్టాలని తెలియజేశారు. లీగల్ అడ్వైజర్ ఆడెపు వేణు గారు మాట్లాడుతూ మానవ హక్కులు బాధ్యతలు గురించితెలియజేస్తూబాధ్యతగల పౌరులుగా తమ వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలని తెలిపారు. ప్రతిమ ఫౌండేషన్ వంగ గీతారెడ్డి ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ నైపుణ్యాలను నేర్పిస్తూ వివిధ వైద్య



శిబిరాలను నిర్వహిస్తూ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు సామాజిక స్పృహ కల్పించడంలో కృషి చేస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. ఎం ప్రభాకర్, ఐ క్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్. వై.ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్ పి ఓ. పాక ధర్మపురి, టిఏఎస్ కె కోఆర్డినేటర్ డాక్టర్. జె శ్రావణ్, స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్. ఎన్ ఆదివిష్ణు, డబ్ల్యూఈసి కోఆర్డినేటర్ వి. వాణి, డాక్టర్.
కె.వి.బిక్షమయ్య,మనోహర్,సుచరణ్,శ్రీనివాస్,కృష్ణప్రసాద్,మహేష్ భార్గవి,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, తదితర అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# మే 16న సెంట్రింగ్ పనులు బంద్.

**– సెంట్రింగ్ రేట్లు పెంచాలని కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్.**
**– సీతాఫల్మండి సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంబాల రాజేశ్వరరావు..**



హైదరాబాద్, మేకార్తి దినపత్రిక మే13:

సెంట్రింగ్ రేట్లు పెంచాలని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీతాఫల్మండి సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే 16న సెంట్రింగ్ పనులు బంద్ కు పిలుపు నిస్తున్నామని అసోసియేషన్ అధ్యక్షులు అంబాల రాజేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం అసోసియేషన్ కార్యాలయం ముందు బంద్ పోస్టర్ను ఆవిష్కరించి వివిధ రాజకీయ పార్టీల నాయకులకు జిహెచ్ఎంసి అధికారులకు, వారసు గూడా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కు బంద్ కు సంబంధించిన లెటర్ ను అందజేశారు. అనంతరం అంబాల రాజేశ్వరరావు మాట్లాడుతూ సీతాఫల్మండి సెంట్రింగ్ కాంట్రాక్టర్లు, కార్మికులు గత కొంతకాలంగా నిర్మాణ రంగంలో ఆర్థిక పరమైన ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో ముడి సరుకుల ధరలు రవాణా ఖర్చులు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, కానీ గత కొన్ని నెలలుగా సెంట్రింగ్ పనులకు చెల్లిస్తున్న రేట్లు మాత్రం పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో కాంట్రాక్టర్లు వందలాది మంది కార్మికులు ఆధారపడిన కుటుంబాలు గడపడం కష్టంగా మారిందన్నారు. వెంటనే ఖర్చులకు అనుగుణంగా సెంట్రింగ్ రేట్లు పెంచాలని, కార్మికుల సంక్షేమ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పని ప్రదేశాల్లో ఎదురవుతున్న ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసమే మే 16న సెంట్రింగ్ పనులు నిలిపివేసి నిరసన తెలుపుతున్నామని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు రవికుమార్, నర్సింగ్ రావు, శ్రీనివాస్ రావు, సుబ్బారావు, సోమయ్య, సిద్దయ్య, యాదగిరి, లక్ష్మీనరసు, వెంకటేష్, లింగం, హుస్సేన్, సంపత్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన యువజన సంఘాల రాష్ట్ర నాయకుడు కందాల నవీన్ గౌడ్

మేకార్తి దినపత్రిక (మే 13)
గన్నేరువరం మండల ప్రతినిధి



గన్నేరువరం మండల కేంద్రంనికి చెందిన నల్లగోని ప్రశాంత్ గౌడ్ అశ్విని వివాహం కరీంనగర్ లోని సాంప్రదాయ గార్డెన్ లో వివాహం జరగగా యువజన సంఘాల రాష్ట్ర నాయకుడు కందాల నవీన్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పత్రిక విలేకరి బుర్ర కోటేష్ గౌడ్ పాల్గొన్నారు.

# వివిధ కోర్సుల పై వివరణ.




మేకార్తి దినపత్రిక మే13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలలో భాగంగా మూడవరోజు సందర్భంగా అకాడమిక్ ఔట్రీచ్ కార్యక్రమాలలో భాగంగా రైతు వేదిక ముస్త్యాలలో ఎంఈఓ నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్పంచుల సమావేశంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల చేర్యాలలో ఉన్న వివిధ కోర్సుల వివరణ మరియు ల్యాబ్ సదుపాయాలు విద్యార్థులకు సంబంధించి ముఖ్యమైన లైబ్రరీ, స్పోర్ట్స్, ల్యాబ్స్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే. ప్రణీత సర్పంచులు అందరినీ ఉద్దేశించి మాట్లాడుతూ సర్పంచులు అందరూ ఆయా గ్రామాలలో విద్యార్థులకు గవర్నమెంట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యొక్క సదుపాయాలను ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించవలసినదిగా కోరడం జరిగినది

# మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయాలి

- కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి
- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్
- వేములవాడ మండలంలో పలు రైస్ మిల్లులు, వేములవాడ, చందుర్తి, రుద్రంగి మండలాల్లోని కొనుగోలు కేంద్రాల తనిఖీ



మేకార్తి దినపత్రిక, వేములవాడ/ చందుర్తి/ రుద్రంగి, మే -13

రైస్ మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. వేములవాడ మండలం మల్లారం, మర్రిపల్లి, చందుర్తి మండలకేంద్రం, మల్యాల, మూడపల్లి, రుద్రంగిలోని కొనుగోలు కేంద్రాలు, వేములవాడ మండలం మర్రిపల్లిలోని మారుతి, మహాలక్ష్మి, మణికంఠ రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, రైస్ మిల్లుల యజమానులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకువచ్చే ధాన్యాన్ని జాప్యం చేయకుండా తూకం వేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అన్ని కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడానికి సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలను, మిల్లులను అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు వాహనాల ద్వారా తరలించిన ధాన్యం బస్తాలను వేగంగా దింపుకొని, తిరిగి వాహనాలను కొనుగోలు కేంద్రాలకు పంపించేలా చూడాలని రైస్ మిల్లర్ల యజమానులను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. మిల్లులకు వచ్చిన ధాన్యం అన్ లోడ్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు.తనిఖీలో రుద్రంగి, చందుర్తి తహసీల్దార్లు పుష్పలత, భూపతి అధికారులు ఉన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

**అతివేగంతో ప్రయాణికులను ఢీ కొట్టిన స్కార్పియో ఇద్దరు మహిళలతో పాటు చిన్నారికి గాయాలు ఒక మహిళ మృతి**



మేకార్తి దినపత్రిక మే 13 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజ సింగవరం స్టేజి వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చల్ల లక్ష్మి 38 మృతి చెందారు ప్రతిరోజు మాదిరిగానే పని కోసం సిరిసిల్ల జిల్లా కేంద్రానికి వెళ్లడానికి బస్సు కై స్టేజి వద్ద నిలబడి బస్సును ఆపే క్రమంలో మహారాష్ట్రకు చెందిన స్కార్పియో వాహనము ఢీకొనడంతో లక్ష్మితో పాటు ఉన్న మరొక మహిళ త్రీవ గాయాలయ్యాయి గాయాలైన వారిని ఎల్లారెడ్డిపేట ప్రైవేట్ ఆస్పత్రి కి తరలించగా చికిత్స పొందుతూ లక్ష్మీ మృతి చెందారు. మరొక మహిళా బాలుడు త్రీవ గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు

# ఐ కే పీ సెంటర్ ను పరిశీలించిన రాష్ట్ర రైతు కమిషన్ చైర్మెన్ కోదండ రెడ్డి

మేకార్తి దినపత్రిక మే.13.సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ ర్ స్వామి ప్రతినిధి.

చేగుంట మండల్ కర్ణంపల్లి గ్రామంలో ఐ కె.పి కొనుగోలు సెంటర్ ను పరిశీలించిన రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, రాష్ట్ర రైతు మెంబెర్ శ్రీమతి భవాని రెడ్డి గారు , మన ప్రియతమ నాయకుడు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిగారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరీష్ రావు ఖబడ్దార్ రైతులతో రాజకీయం చేయడం సరికాదు, మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతులను ఆదుకునేలా ఉండాలి, కానీ వారితోని మీ నీచ రాజకీయాలు రైతుల వద్ద చేయొద్దని ఈ సందర్భంగా వారు అన్నారు, ఏదైనా సమస్య ఉంటే జిల్లా కలెక్టర్ గారు గానీ,రాష్ట్ర రైతు కమిషన్ కి గాని, లేక రాష్ట్ర సంబంధిత మంత్రులు గాని తెలియ చేయాలి అన్నారు,



అనంతరం జిల్లా అధికారులతో కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే రెండు రోజుల్లో తలించాలని ఆదేశించారు, ఈ కార్యక్రమం లో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, వడియారం సర్పంచ్ సాయికుమార్ గౌడ్, రెడ్డిపల్లి పిఏసిఎస్ చైర్మన్ మ్యాకల పరమేష్,ఉపాధ్యక్షులు మసాయిపేట్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్, మొహమ్మద్ ముజామిల్, స్టాలిన్ నర్సిములు, కాషాబోయిన శ్రీనివాస్, అన్నం ఆంజనేయులు, కుర్మ లక్ష్మి, దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పడాల రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య,కాసాన్ పల్లి సర్పంచ్ బిక్య నాయక్,చేగుంట ఉపసర్పంచ్ మొహ్మమ్మద్ రఫీ, చందాయిపేట్ ఉపసర్పంచ్ నగేష్ గుప్తా,కర్ణంపల్లి గ్రామ అధ్యక్షులు చింతఆకుల లింగం, ఉపాధ్యక్షులు శేఖర్ గౌడ్, సినియర్ నాయకులు యాదిరెడ్డి, రామపూర్ మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్,యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, అయిత పరంజ్యోతి,సర్పంచ్ బండారి లాలు, బాస రాజు, కొండల్ రెడ్డి, రాజారామ్,వివిధ గ్రామాల సినియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్లు వరి ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలి

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- చందుర్తి మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన విప్**

మేకార్తి దినపత్రిక, మే 13 చందుర్తి మండల రిపోర్టర్



రైస్ మిల్లర్లు వరి ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. బుధవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చందుర్తి మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు..ఈ సందర్భంగా రైతులతో కాసేపు ముచ్చటించి కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన వివరాలు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.వరి ధాన్యం రైస్ మిల్లులకు ట్రాక్టర్లు ద్వారా తరలించడం వల్ల రవాణా వేగవంతం అవుతుందని రైతులు తెలిపారు... రైస్ మిల్లర్లో ధాన్యం దిగుబడి చేసే క్రమంలో ఆలస్యం చేయకుండా వెనువెంటనే దిగుమతి చేసుకోవాలని ఆ ప్రక్రియ సజావుగా సాగేలా అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు..

# కోనరావుపేట మండలం మర్తనపేట, నాగారంలో కొనుగోలు కేంద్రంలో తనిఖీ

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

మేకార్తి దినపత్రిక,మే -13 కోనరావుపేట,

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి అనుగుణంగా లారీల సంఖ్యను పెంచాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కోనరావుపేట మండలం మర్తనపేట, నాగారం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉన్నాయా అని పరిశీలించారు. కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం రాశులు పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలని, మిల్లులకు తరలించాలని సూచించారు. మిల్లర్లు హమాలీల సంఖ్య ను పెంచి వెంట వెంటనే ధాన్యం అన్ లోడింగ్ చేయాలని ఆదేశించారు. లారీల ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు వెంటనే వాహనాల సంఖ్య పెంచాలని, ధాన్యానికి అనుగుణంగా వాహనాలను సమకూర్చాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. టార్పాలిన్లు అందుబాటులో పెట్టాలని, వాతావరణ శాఖ హెచ్చరికలు ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలని సూచించారు. ధాన్యం తడవకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. రైతులకు



ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.తనిఖీలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలి

మేకార్తి దినపత్రిక, మే 13 చందుర్తి మండల రిపోర్టర్.

చందుర్తి మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి సర్పంచ్ పులి సత్యం అన్నారు, 2026 27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల కరపత్రాన్ని బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో కళాశాల అధ్యాపక బృందం చే ఆవిష్కరించారు, ఈ సందర్భంగా సర్పంచ్ సత్యం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూసుకొని విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు, విద్యాశాఖను రేవంత్ రెడ్డి తన వద్దనే ఉంచుకొని విద్యా విధానంలో సమూల మార్పులు చేస్తున్నారన్నారు, విద్యార్థులు ప్రభుత్వ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు, అధ్యాపకులు కృష్ణ మాట్లాడుతూ చందుర్తి ప్రభుత్వ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం మంచి ఫలితాలు రావడం జరిగిందని, అదే స్ఫూర్తితో రానున్న విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తామన్నారు, ఈ కళాశాలలో ఎంపీసీ,బైపీసీ, సిఈసి కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆంగ్లంలో బోధన చేయడం జరుగుతుందన్నారు, అలాగే చందుర్తి కళాశాలలో డిజిటల్ తరగతులు అందుబాటులో ఉన్నాయన్నారు, కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజన సదుపాయం కూడా అందుబాటులోకి రానుందని ఆయన తెలిపారు, చందుర్తి మండల ప్రజలతో పాటు పరిసరాల ప్రజలు ప్రభుత్వ కళాశాలను సద్విని చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.




# రోడ్డు భద్రత సమావేశం.

మేకార్తి దినపత్రిక మే 13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ

జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజా శ్రేయస్సు ప్రాణ రక్షణ కోసమై రోడ్డు భద్రత సమావేశంలో పాల్గొన్న జనగాం డీసీపీ రాజా మహేంద్ర నాయక్ , రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ చిలువేరు అభి గౌడ్ మరియు ఋూ +ూ గౌడ్ మరియు జిల్లా యంత్రాంగం.

ఈ సందర్భంగా అభి గౌడ్ ప్రజల ప్రాణాల శ్రేయస్సు పలు సూచనలు తెలిపారు. వాటిలో ముఖ్యంగా జనగామలోని హన్మకొండ రోడ్డులో గల మోరీ మీద పడిన గుంత చాలా ప్రమాదంగా మారింది దానిని తక్షణమే పరిష్కరించాలని వచ్చే వర్షాకాలంలో పడే



వర్షాలకి ఆది మొత్తం కూలిపోతుందని తెలిపారు,సోషల్ వెల్ఫేర్ దగ్గర గల యు - టర్న్ దగ్గర స్పీడ్ కంట్రోల్ లేక అక్కడ జరిగే ప్రమాదాలను అరికట్టడానికి స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని మరియు లైటింగ్ సరిగ్గా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుపగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి అధికారులని ఆదేశించారు.

చౌరస్తాలోని సిగ్నల్స్ దగ్గర పాదచారులు రోడ్డు దాటడానికి మరియు సిగ్నల్స్ పడ్డపుడు వెహికల్స్ ఆపడానికి వైట్ లైన్స్ ఏర్పాటు చేయాలని గతంలో తెలిపారు ఇప్పుడు మరల గుర్తు చేయడం జరిగింది. ఇలా పలురకాల జిల్లాలో ఉన్న సమస్యలని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పిన ూ=×ఎజు-ూ×ఎజు కార్యక్రమం ద్వారా ప్రమాదాలను చాలా వరకు తగ్గడం మంచి సూచిక అని ప్రజలందరూ ఇలాగే ఉండాలని తెలిపారు.

# కొమురవెల్లి మల్లికార్జున స్వామివారి సన్నిధిలో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రత్యేక పూజలు

మేకార్తి దినపత్రిక మే 13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్శించి, శ్రీ మల్లికార్జున స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి కోసం ప్రార్థించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే గారికి ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్, కిసాన్ సెల్ బొచ్చు ఎల్లయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పుల రాజు, మాజీ సర్పంచ్ చెరుకు రమణా రెడ్డి, యూత్ సెక్రటరీలు ఉప్పల వంశీ, యేనిశెట్టి కిరణ్, టౌన్ యూత్ గుండా మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈగ కనకరాజు, సార్ల కొల్ బాయ్ కనకయ్య, పుట్ట శ్రీనివాస్, చింతల రమేష్



మరియు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మేకార్తి దినపత్రిక, మే 13 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన చింతకుంట లక్ష్మి తీవ్ర అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు..నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 1,50,000 రూపాయల విలువ గల ఎల్ఓసి ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు.ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.






# గంభీరావుపేట గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి.

- గ్రామంలో- బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతు దళితులంటే చిన్నచూపు చూస్తుండు?
- ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డిని వెంటనే కలెక్టర్ సస్పెండ్ చేయాలి .
- జాతీయ మాలల ఐక్యవేదిక సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం

మేకార్తి దినపత్రిక మే 13 గంభీరావుపేట మండల రిపోర్టర్

గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి ప్రజలను దళితులను ,ముస్లింలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని జాతీయ మాలల ఐక్యవేదిక సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం ఈరోజు ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద దోసల చంద్రం మాట్లాడారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్డు వెడల్పు ఎందుకు చేయలేదని ప్రశ్నించాడు. కేవలం కక్ష కట్టి దళితులు ,ముస్లింల షాపుల ముందున్న బోర్డులను తొలగించాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని, కమలాకర్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ ఈవో వినీల్ రెడ్డిని కూడా ప్రజల ముందు ప్రజలు చూస్తుండగానే బెదిరిస్తున్నాడని అన్నారు. కూరగాయలు క్రయవిక్రయదారులను రోడ్డుపై ఉన్న షాపుల వాళ్లను బెదిరిస్తున్నాడని మండిపడ్డారు. గంభీరావుపేట గ్రామాభివృద్ధికి కేటీఆర్ 300 లైట్లు అందిస్తే గ్రామపంచాయతీకి అప్పగించకుండా ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి ఇంట్లో పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని ఆరోపించారు. గ్రామపంచాయతీ సపాయి కార్మికులను పనిచేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, గ్రామ పంచాయితీలో ఎన్నో ఏళ్లుగా ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్న ఇరిగి



రామచంద్రం ను పనిచేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు కూడా చేశాడని గుర్తు చేశాడు. జిల్లా కలెక్టర్ స్పందించి అధికార దుర్వినియోగానికి దళిత మరియు ముస్లిం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా దోసల చంద్రం డిమాండ్ చేశారు. లేనియెడల దశలవారీగా కమలాకర్ రెడ్డిని సస్పెండ్ చేసేంతవరకు ఆందోళన కొనసాగిస్తానని హెచ్చరించారు.

# భారతజనగణన పై ప్రజలకు అవగాహన

- ప్రతి ఒక్కరు తమ ఇంటి వివరాలను విధిగా అందించాలి..
- తాసిల్దార్ డి.మారుతీ రెడ్డి




మేకార్తి దినపత్రిక మే 13 గంభీరావుపేట మండల రిపోర్టర్

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణలలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలకు తహసిల్దార్ మారుతీ రెడ్డి అధ్యక్షతన జనగణ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జన గణన లో భాగంగా ఈనెల 11 నుండి ఇంటింటి గణన ప్రారంభించడం జరిగిందని దీనికి మండలంలోని ప్రజలు ప్రతి ఒక్కరు తమ ఇంటి వివరాలతో పాటు కుటుంబ వివరాలను ఇంటింటికి వచ్చి వివరాలు సేకరించి ఎనిమరేటర్ లకు ఇచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేందర్, ఆర్ ఐ ప్రశాంత్ సూపర్వైజర్లు ఏ సుజాత, ఎన్ లత, కంప్యూటర్ ఆపరేటర్ దేవరాజులతోపాటు ఎన్యూమరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

- బియ్యం అందజేసిన మాదాపూర్ సర్పంచ్ మాదరి శ్రీనివాస్

మేకార్తి దినపత్రిక (మే 13) గన్నేరువరం మండల ప్రతినిధి

గన్నేరు వరం, గత కొన్ని సంవత్సరాలుగా అటెండర్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలవల్ల మృతి చెందిన అటెండర్ కొత్తగట్టు మల్లేశం కుటుంబ సభ్యులకు బియ్యం అందజేసిన మాదాపూర్ సర్పంచ్ మాదరి శ్రీనివాస్ ఎన్నికల వాగ్దానం మేరకు మాదాపూర్ మృతి చెందిన వ్యక్తి యొక్క కుటుంబ సభ్యులకు



యువ సర్పంచ్ మాదర్ శ్రీనివాస్,అటెండర్ గా గన్నేరువరం ప్రభుత్వ పాఠశాలలో రిటైర్డ్ పొందిన నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో మాదాపూర్ గ్రామంలోని ఇటీవల పది రోజుల కింద మృతి చెందడం జరిగింది.వారి మృతికి ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ తన ఎలక్షన్లో ఇచ్చిన మాట ప్రకారం మృతి చెందిన కుటుంబ సభ్యులకు 50, కిలోల బియ్యం గురువారం రోజున గ్రామంలో అందుబాటులో లేకున్నా తన మిత్రులు మరియు స్నేహితుల ద్వారా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మాడుగుల కరుణాకర్ రెడ్డి కత్తి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొడుగు స్వామి యాదవ్ చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు కన్నం మనోజ్ , కొరవి అజయ్, పేరోజి అనిల్, కొత్తగట్టు ఆంజనేయులు మరియు మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పిల్లలు లేని వారికి దత్తత ఒక వరం

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- చిన్నారుల దత్తత కార్యక్రమం



మేకార్తి దినపత్రిక,మే -13 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

పిల్లలు లేని వారికి దత్తత ఒక వరం లాంటిదని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఇద్దరు చిన్నారులను దత్తతకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. పిల్లలను చక్కగా చూసుకోవాలని చెప్పారు. ఎవరైనా చట్టబద్ధంగా సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ ద్వారా మాత్రమే ఆన్లైన్ ద్వారా పిల్లలను దత్తతకు ఎంపిక చేసుకోవాలని సూచించారు. అలాకాకుండా ఇతర అక్రమ మార్గాలలో చేసుకున్నట్లయితే ఐదు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా ఉంటుందని హెచ్చరించారు.పిల్లలను పెంచే స్థోమత లేనటువంటి తల్లితండ్రులు తమ పిల్లల్ని దత్తత కోసం అప్పగించవచ్చని జిల్లా కలెక్టర్ సూచించారు. పిల్లలను రోడ్డు మీద వదిలి వేస్తున్న వారి తల్లిదండ్రులపైన జువైనల్ జస్టిస్ చట్టం ప్రకారము చర్య తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లలను నిర్లక్ష్యం చేసినా, వదిలివేయడానికి ప్రోత్సహించిన వారికి కూడా చట్ట ప్రకారం జైలు శిక్ష జరిమానా ఉంటుందని స్పష్టం చేశారు .ప్రస్తుతం దత్తత కోసం చాలామంది ఎదురుచూస్తున్నారని, ఎవరికైనా పిల్లలు పెంచే శక్తి లేనట్లయితే, అవాంచిత గర్భం అయినప్పుడు, వద్దు అనుకున్నట్లయితే పిల్లలని ప్రభుత్వ శిశు సంరక్షణ కేంద్రాలకు అప్పగించాలని, వారిని చట్ట ప్రకారం దత్తతకు పంపిస్తామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు పిల్లల సంరక్షణ గురించి, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచనలు అందించారు. దీంతో ఆ పిల్లలకు మంచి జీవితాన్ని, వెలుగులు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు .సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా బాలల ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్ఐసీ ఎం గగన్ కుమార్ పాల్గొన్నారు.

# ఇనగలూరు ఎస్సీ కాలనీలో త్రాగునీటి సమస్య వెంటనే పరిష్కరించాలి

మేకార్తి దినపత్రిక,

శ్రీ సత్యసాయి జిల్లా, ఓడీసీ మండలం, ఇనగలూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ మరియు గ్రామీణ ఉపాధి కూలీలు తీవ్ర త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఓడీసీ ఎంపీడీవో కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో నిరసన ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాకు నాయకత్వం వహించిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి కదిరప్ప మాట్లాడుతూ, శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా మండుతున్న ఎండల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి కొరత తీవ్రంగా ఉందన్నారు. ముఖ్యంగా ఇనగలూరు ఎస్సీ కాలనీలో గత మూడు నెలలుగా త్రాగునీటి సమస్య కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు.కాలనీలో ఉన్న రెండు బోర్లు పనిచేయకపోవడంతో మహిళలు,



ఉపాధి కూలీలు దూర ప్రాంతాల్లోని వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుని జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. త్రాగునీరు వంటి ప్రాథమిక అవసరం కూడా అందించలేకపోతున్న అధికారుల నిర్లక్ష్యం తీవ్రమైనదని పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో త్రాగునీటి సమస్య పరిష్కారమైందని అధికారులు నివేదికలు ఇస్తున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల వాస్తవ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను జిల్లా యంత్రాంగం స్వయంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ను కోరారు.ఓడీసీ మండల అధికారులు వెంటనే ఇనగలూరు అంబేద్కర్



కాలనీలోని రెండు బోర్లను మరమ్మతు చేసి, కాలనీ ప్రజలకు తగిన త్రాగునీటి సదుపాయం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది.డిమాండ్లు అమలు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా నిరుపేద కూలీలను సమీకరించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ స్థాయిలో ధర్నా నిర్వహిస్తామని సంఘం హెచ్చరించింది.కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉపాధి కూలీలు మరియు కాలనీ వాసులు: అంజనప్ప శ్రీరాములు గంగాద్రి రామప్పనరసింహ, గంగులమ్మ, రాజమ్మ, రత్నమ్మ, శ్రీలత, నాగమ్మ, గంగమ్మ, రామప్ప తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి పై చర్చ

మేకార్తి దినపత్రిక,

ఈ రోజు మండల ప్రజా పరిషత్,మేడికొండూరు నందు జనరల్ బాడీ మీటింగ్ మధ్యాహ్నం 2.30 నుండి 5.30 గంటల వరకు నిర్వహించట మైంది.ఈ సమావేశం నందు అన్ని శాఖల అధికారులు ,గౌరవ ఎంపిటిసి సభ్యులు అడిగిన వాటికి సమాధానాలు తెలియచేశారు.అన్ని శాఖల రివ్యూ చేయడమైనది.ముఖ్యముగా గ్రామపంచాయతీ ల నందు జరిగే అభివృద్ధి, రోడ్లు,మంచినీరు,రైతుల సమస్యలు,వేసవికాలం నందు ప్రజలు తీసుకోవలసిన చర్యలు గురించి హెల్త్ శాఖ వారు,టెన్త్ క్లాస్ విద్యార్థుల ఉత్తీర్ణత అంశాలు మరియు ఇరిగేషన్ , వెలుగు శాఖ ద్వారా లోన్స్ అంశాలు, విద్యుత్ సమస్యలు ఈ సమావేశములో మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి మన్నవ స్వప్న గారి అధ్యక్షతన చర్చించట మైంది.ఈ సమావేశములో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ కె.డేవిడ్ ప్రభాకర్ , ఎంజిఎన్ఆర్ఇజిఎస్ గురించి ఇతర అభివృద్ధి కార్యక్రమాలు గురించి తెలియ చేశారు.తహసిల్దార్ రాఘవరావు




రెవిన్యూ సమస్యలు పై మాట్లాడరు.ఈ సమావేశం నందు పంచాయతీ కార్యదర్శులు,గ్రామ ప్రత్యేక అధికారులు,మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ కేశవరావు ఇతరులు పాల్గొని ఉన్నారు

# జనగణన సర్వే పై అధికారులతో సమీక్ష సమావేశం

మేకార్తి దినపత్రిక,




జనగణన అంశంపై అన్ని శాఖల అధికారులతో తహసిల్దార్ ధనలక్ష్మి ఎంపీడీవో సాయి లీల సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ప్రతి అధికారి రోజు వారి నలభై కుటుంబాలు తప్పనిసరిగా గణనాంకాల నమోదు చేయాలని వారు కోరారు. జన గణన పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారి మొబైల్ ఫోన్ లోనే వివరాలను పొందుపరిచి భరోసా కల్పించాలన్నారు. ప్రజలు అధైర్య పడకుండా ప్రభుత్వ అధికారులకు సహకరించి జనగణన విజయవంతం చేయాలని కోరారు.

# వరుస ఫ్లాపులతో ముందు జాగ్రత్త

## రెమ్యూనరేషన్ భారీగా తగ్గించుకున్న రవితేజ

మాస్ మహారాజా రవితేజ గత కొంతకాలంగా బాక్సాఫీస్ వద్ద సరైన విజయాన్ని అందుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకప్పుడు వరుస హిట్లతో టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక మార్కెట్‌ను సృష్టించుకున్న రవితేజ, ఇప్పుడు వరుస పరాజయాలతో కెరీర్‌లో వైఫల్య దశను ఎదుర్కొంటున్నారు. ఇటీవల విడుదలైన సినిమాలు ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోకపోవడంతో, ఆయన తన తదుపరి ప్రాజెక్టుల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇప్పటివరకు కమర్షియల్ ఎంటర్‌టైనర్స్‌తో ప్రేక్షకులను అలరించిన రవితేజ, ఇప్పుడు మార్కెట్ పరిస్థితులను బట్టి తన నిర్ణయాల్లో మార్పులు చేస్తున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా రెమ్యూనరేషన్ విషయంలో ఆయన తీసుకున్న తాజా నిర్ణయం చిత్రసీమలో హాట్ టాపిక్‌గా మారింది. ఒకప్పుడు సినిమా కోసం రూ.25 కోట్ల వరకు పారితోషికం తీసుకున్న రవితేజ,




ప్రస్తుతం తన రెమ్యూనరేషన్‌ను రూ.15 కోట్లకు తగ్గించుకున్నారని ప్రచారం. నిర్మాతలపై అదనపు భారం పడకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. వరుస డిజాస్టర్ల తర్వాత మార్కెట్‌లో తన స్థాయిని మళ్లీ నిలబెట్టుకోవాలంటే ముందుగా మంచి విజయాన్ని అందుకోవాల్సిన అవసరం ఉందని రవితేజ భావిస్తున్నారట. అందుకే ప్రస్తుతం కథల ఎంపికలో కూడా ఆయన చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ప్రస్తుతం రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'ఇరుముడి' పై ఇండస్ట్రీలో మంచి ఆసక్తి నెలకొంది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ సినిమా రవితేజ కెరీర్‌లో పూర్తిగా భిన్నమైన ప్రయత్నంగా చెబుతున్నారు. ఇప్పటివరకు ఎక్కువగా మాస్, కామెడీ, యాక్షన్ ఎంటర్‌టైనర్స్ చేసిన రవితేజ, ఈసారి థ్రిల్లర్ జానర్‌ను ఎంచుకోవడం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. 'ఇరుముడి' సినిమా కథ, ట్రీట్‌మెంట్, రవితేజ పాత్ర పూర్తిగా కొత్తగా ఉండబోతున్నాయని సమాచారం. ఈ సినిమా విజయమే ఇప్పుడు ఆయన కెరీర్‌కు చాలా కీలకంగా మారింది. ఒకవేళ ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధిస్తే రవితేజ మళ్లీ ఫామ్‌లోకి రావడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు.. ప్రముఖ సింగర్‌కు జైలు శిక్ష

ప్రముఖ పాప్ సింగర్ బ్రిట్నీ స్పియర్స్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నేరాన్ని అంగీకరించారు. దక్షిణ కాలిఫోర్నియాలో మార్చిలో ఆమెపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదైన విషయం తెలిసిందే. దీనిపై సోమవారం విచారణ జరగ్గా.. ఆమె నేరాన్ని అంగీకరించారు. దీంతో ఆమెకు వెంచురా కౌంటీ సుపీరియర్ కోర్టు ఒకరోజు జైలు శిక్షతో పాటు కొన్ని నిబంధనలు విధించింది. శిక్షతో పాటు ఆమె భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం చేయకుండా ఉండటానికి కోర్టు పలు కీలక ఆదేశాలు జారీ చేసింది. మూడు నెలల పాటు ప్రభుత్వం నిర్వహించే డ్రంక్ అండ్ డ్రైవ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించింది. ప్రతి వారం థెరపీ సెషన్లకు హాజరుకావాలని, నెలకు రెండుసార్లు తప్పనిసరిగా సైకియాట్రిస్ట్‌ను కలవాలని సూచించింది.



## విడాకుల జాబితాలో మరో నటి

### భర్తను అన్ ఫాలో చేసిన మౌనీరాయ్

నటి మౌనీరాయ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక వార్త కొన్ని రోజులుగా నెట్టింట వైరల్ అవుతోంది. భర్త సూరజ్ నంబియార్‌తో ఆమె విడిపోతున్నట్లు నెట్టింట ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ వార్తలకు బలం చేకూర్చేలా ఇన్‌స్టాగ్రామ్‌లో వీరిద్దరూ ఒకరికొకరు అన్‌ఫాలో చేసుకున్నారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మౌనీ రాయ్ తనకు సంబంధించిన విషయాలను పంచుకుంటూ టూర్స్ ఫొటోలను షేర్ చేస్తుంటారు. కొన్ని రోజులుగా భర్తతో ఉన్న ఫొటోలు పోస్ట్ చేయలేదు. మరోవైపు సూరజ్ నంబియార్ ఇన్‌స్టాలో పెళ్లి ఫొటోలు కూడా కనిపించడం లేదు. అలాగే రూమర్స్‌ను ఇద్దరూ ఖండించకపోవడంతో ఈ



అంశం చర్చనీయాంశంగా మారింది. 2022 జనవరిలో తన ప్రియుడు సూరజ్ నంబియార్‌ను మౌనీరాయ్ గోవాలో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. సినిమాల విషయానికొస్తే.. మౌనీరాయ్ 'విశ్వంభర'లో ఓ స్పెషల్ సాంగ్ చేసినట్లు సమాచారం. చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. చిరంజీవి సూపర్ హిట్ సినిమా 'ఖైదీ'లోని రగులుతోంది మొగలిపొద.. పాట రీమేక్‌కు మౌనీరాయ్‌తో కలిసి చిరు మరోసారి మెస్మరైజ్ చేయనున్నట్లు తెలుస్తోంది.



## ప్రియాంకకు గ్లోబల్ వాన్‌గార్డ్ గౌరవం

ఈ మధ్య ఎప్పటికప్పుడు అంతర్జాతీయ వేడుకల్లో ప్రెజెంటర్‌గా రెడ్‌కార్పెట్‌పై హొయలొలికిస్తూ కనిపిస్తున్నారు బాలీవుడ్ అందాల తార ప్రియాంక చోప్రా. ఇప్పుడదే ప్రపంచ వేదికపై ప్రతిష్ఠాత్మకంగా భావించే గ్లోబల్ వాన్‌గార్డ్ ఆనర్ పురస్కారాన్ని ఆమె అందుకున్నారు. ఈ విషయాన్ని ప్రియాంక ఇన్‌స్టా వేదికగా పంచుకున్నారు. "ఈ గౌరవంతో పాటు ఇక్కడ ఉన్న సమూహంలో నేను భాగమయ్యాననే అనుభూతిని కలిగించినందుకు గోల్డెన్ హౌస్ వారికి ధన్యవాదాలు. ఇప్పటి వరకు నా ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞురాలిని"అనే క్యాప్షన్‌ని పేర్కొన్నారు. ఇటీవల లాస్ ఏంజెలెస్‌లోని మ్యూజిక్ సెంటర్‌లో జరిగిన గోల్డ్ హౌస్ అయిదవ ఎడిషన్ గోల్డ్ గాలాకు ఆమె హాజరయ్యారు. ఆసియా పసిఫిక్‌తో పాటు పాశ్చాత్య వినోద రంగంలో సంస్కృతులను అనుసంధానించడంలో గణనీయమైన కృషి చేసినందుకుగానూ.. ప్రియాంక 25 ఏళ్ల కెరీర్‌ని గుర్తిస్తూ ఈ పురస్కారం ఆమెను వరించింది. ప్రపంచవ్యాప్తంగా ఆసియా పసిఫిక్ ప్రాంతానికి చెందిన సంస్కృతి, వినోదంతో కూడిన పలు రంగాలలో అత్యంత ప్రభావవంతులైన వంద మందిని సత్కరించే వేడుక గోల్డ్ గాలా. ఈ ఏడాది 'ఏ న్యూ గోల్డ్ వరల్డ్' అనే థీమ్‌తో జరిగింది. ఇటీవలే 'సిటాడెల్ 2'లో కనిపించారు ప్రియాంక. ప్రస్తుతం దర్శకుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న 'వారణాసి' చిత్రంతో బిజీగా ఉన్నారు.

## కమల్-రజనీ మూవీలో త్రిష



తమిళనాడులో ఎన్నికల సందడి మొదలు... గత కొన్ని రోజులుగా త్రిష పేరు మార్మోగిపోతోంది. ముఖ్యమంత్రిగా తమిళ సూపర్‌స్టార్ విజయ్ ప్రమాణ స్వీకారోత్సవంలోనూ త్రిష ప్రధాన ఆకర్షణగా నిలిచారు. తమిళనాడు రాజకీయాల్లోకి ఆమె కూడా ప్రవేశిస్తారన్న ప్రచారం సామాజిక మాధ్యమాల్లో మొదలైంది. అయితే ఆమె వరుస సినిమాలతో సందడి చేయబోతోంది. మరోవైపు కొత్త ప్రాజెక్టుల విషయంలోనూ ఆమె పేరు బలంగా వినిపిస్తోంది. రజనీకాంత్, కమల్‌హాసన్ కలిసి చేయనున్న సినిమాలోనూ త్రిష కథానాయికగా నటించనున్నట్టు సమాచారం. నాలుగున్నర దశాబ్దాల తర్వాత రజనీకాంత్, కమల్‌హాసన్ కలిసి ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆ సినిమాలోనే త్రిష ఓ కథానాయికగా నటించనున్నట్టు తెలుస్తోంది. అదే నిజమైతే ఈ కలయిక మరింత ప్రత్యేకం కానుంది. దీనిపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన అనంతరం ఇన్‌స్టాలో ఓ పోస్ట్‌ని పంచుకున్నారు త్రిష. ప్రేమ ఎప్పుడూ గట్టిగానే వినిపిస్తుంది... అనే వ్యాఖ్యని జోడిస్తూ, తన ముస్తాబు వెనకున్న తన బృందానికి కృతజ్ఞతలు చెప్పింది.

## శ్రీనివాస మంగాపురం సెకండ్ సింగిల్ ప్రోమో

మంగళవారం సినిమా హిట్ తరువాత అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తోన్న చిత్రాల్లో శ్రీనివాస మంగాపురం ఒకటి. ఘట్టమనేని వారసుడు జయకృష్ణ హీరోగా పరిచయమవుతోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ రవీనా టాండన్ కుమార్తె రషా తడానీ హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, సాంగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమాను వైజయంతీ మూవీస్ బ్యానర్ పై అశ్వినీదత్ సమర్పించడం మరింత బజ్ ని క్రియేట్ చేసింది. తాజాగా శ్రీనివాస మంగాపురం నుంచి సెకండ్ సింగిల్ ప్రోమోను మేకర్స్ రిలీజ్ చేశారు. మంగా మంగా అంటూ సాగే ఈ సాంగ్ ఆద్యంతం ఆకట్టు కొంటుంది. తిరుపతిలో జరిగే ప్రేమకథగా శ్రీనివాస మంగాపురం తెరకెక్కుతోంది. కొత్తగా తిరుపతి కొచ్చిన కుర్రోళ్ళని బతకనివ్వరా..? అన్నదమ్ములు లేరా మీకు? అంటూ హీరో.. హీరోయిన్ అందాన్ని చూసి మైమరచిపోయి.. ఆమెపై ఉన్న ప్రేమ భావాలను తెలిపుతున్నట్లు లిరిక్స్ వింటుంటే అర్థమవుతోంది.జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన ఈ సాంగ్ కి కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించాడు. ఇక రేవంత్ తన వాయిస్ తో ఈ సాంగ్ ని నెక్ట్స్ లెవెల్ కి తీసుకెళ్లాడు. జయకృష్ణ క్యూట్ స్టెప్స్, మాస్ లుక్, రషా అందం, విజువల్స్ అదిరిపోయాయి. మే 13 న ఫుల్ సాంగ్ ను రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకొంటున్న ఈ చిత్రం త్వరలోనే రిలీజ్ కి సిద్ధమవుతోంది.




PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com